మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఏడుపాయల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం


జండాను ఆవిష్కరిస్తున్న ఈఓ కృష్ణప్రసాద్

పాపన్నపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలల్లో త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించారు. ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో ఇఓ డిసి కృష్ణప్రసాద్, పంచాయితీ వద్ద పంచాయితీ కార్యదర్శి సహీం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, బిజెపి కార్యాలయం వద్ద పార్టీ నాయకులు బికొండ రాములు, బిఆర్ఎస్ కార్యాలయం వద్ద శ్రీనివాస్‌రెడ్డి, పోలీసు ఠాణాలో ఎస్ఐ, తహసీల్ వద్ద తహసీల్దార్, మెడికల్ అసోసియేషన్ వద్ద రాజేశ్వర్, బిసిసి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యఆసయ క్షేత్రంలో జండాలను ఆవిష్కరించారు.

## సామూహిక వరలక్ష్మి వ్రతాలు విజయవంతం చేయాలి

### అశోక్ సింఘాల్ శిశుమందిర్ ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డికాలనీలో శ్రీఅశోక్ సింఘాల్ శిశుమందిర్ పాఠశాల కేంద్రంగా భారతమాత మందిర్ లోనేడు శుక్రవారం శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడం జరుగుతుందని ప్రధానాచార్యులు వల్లకాటి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందరము సుఖ సంతోషాలతో జీవించాలంటే ధనం, ధాన్యం, ధైర్యం, శక్తి, విద్య, సకల ఐశ్వర్యాలను పొందాలంటే శ్రావణ శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతాన్ని సమాజ బంధువులందరం కలిసి చేయాలన్నారు. ఇలా చేసినట్లయితే సంపదలతో పాటు ఐకమత్యం, పరస్పర సహకారం, ఆత్మీయత, అనురాగాలు విలసిల్లుతాయని ఆయన వివరించారు. సమాజ చైతన్య కేంద్రమైన శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో సమాజ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీమాత కృపకు పాత్రులు కావాలని కోరారు.

# పారదర్శక పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా, పారదర్శక పాలన సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం,సమాన అవకాశాలు దక్కాలన్నదే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన 78వ పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొని ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితినిరూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గూడు లేని నిరుపేదలకు గూడు నిర్మించ ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ యేడు 4 లక్షల 50 వేల గృహాలను నిర్మించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకంతో జిల్లాలో 2 కోట్ల 23 లక్షల మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. మహాలక్ష్మీ పథకంలో రూ.500లకే గ్యాస్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు అందించడం జరుగుతుందన్నారు. రైతు రుణ మాఫీ పథకంలో జిల్లాలో మొదటి విడతలో 53,129, రెండో విడతలో 27.875 మంది రైతులకు రుణ మాఫీచేయడంన జరిగిందన్నారు.అనంతరం స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖలు ప్రదర్శించిన శకటాలు, విద్యార్థుల ఆటపాటలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సీపీ డా॥అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, వివిధశాఖల అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న మంత్రి ప్రభాకర్, పక్కనే కలెక్టర్, సీపీ

**స్వతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి**

**హుస్నాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త**
దేశ స్వతంత్ర్య ఫలాలు క్షేత్ర స్థాయిలో అందరికీ అందేలా ప్రతీ ఒక్కరు భాగస్వాములం కావాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.గురువారం స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించిన విద్యార్థులు నోటు పుస్తకాలతో పాటు పెన్నులను పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వంలో ఏర్పాడిన అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ మందుకు సాగుతున్నామన్నారు. మనకు ఉన్న స్వేచ్ఛ,ప్రజాస్వామిక హక్కును ఎవరు బంగం కలిగించినా వాటిని కాపాడుకునేందుకు ప్రజలు ఐక్యంగా ఉండాలన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందనిగుర్తు చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన వారి ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

## ప్రతి పౌరుడు బాధ్యతగా దేశ సేవ కొనసాగించాలి

### ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం జిల్లా ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మాతృభూమి కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా వదిలేసి బ్రిటీష్ వారితో పోరాడి మనకు స్వాతంత్ర్య సమకూర్చి పెట్టారని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్వరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి జిల్లా పోలీసు వ్యవస్థకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఏఆర్ డీఎస్పీ రంగనాయక్, ఆర్ఐ శైలేందర్, డీఎస్‌బీ సీఐ సందీప్‌రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ మధుసూదన్‌గౌడ్, డీపీవో సిబ్బంది, ఎస్‌బీ సిబ్బంది, డీసీఆర్‌బీ సిబ్బంది, ఐటీ కోఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పోలీస్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సేవా పతకాలకు ఎంపి చేసి వారికి ప్రశంస పత్రాలతో పాటు పతకాలు ప్రభుత్వ సలహాదారులు కె. కేశరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అంకితభావంతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ రివార్డులు, అవార్డులు, సేవా పతకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## టేక్మాల్ ఏవో రాంప్రసాద్‌కు ఉత్తమ అవార్డు..


ఉత్తమ ఆవార్డు అందుకుంటున్న ఎవో రాంప్రసాద్

**టేక్మాల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోరంపల్లి గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారిగా మండల వ్యవసాయాధికారి రాంప్రసాద్ విధులు నిర్వర్తిస్తున్నారు.78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ప్రత్యేకాధికారిగా రాంప్రసాద్ ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు చేతులమీదుగా ఉత్తమ ఆవార్డును అందుకున్నారు. ఇందులో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్, జిల్లా వ్యవసాయాధికారి గోవింధరాజులున్నారు.

## ఉత్తమ ఎంపిడివోగా మధులత


కేశరావు నుంచి అవార్డు అందుకుంటున్న ఎంపిడివో మధులత

**నర్సాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎంపిడివో మధులతకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపిడివోగా అవార్డు లభించింది. గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్‌లో జరిగిన ఉత్తమ అవార్డు ప్రదానం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు నుంచి ఉత్తమ ఎంపిడివోగా మధులత అవార్డును అందుకున్నారు. నర్సాపూర్ మండలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యనరకమాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుల్వ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

## పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కు ఉత్తమ అవార్డు


సంతోష్‌కు అవార్డు అందచేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**న్యాల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** పంచాయితీ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న మండలంలోని గుంజోటి పంచాయితీ కార్యదర్శి సంతోష్ గురువారం ఉత్తమ అవార్డు అందుకున్నారు. స్వతంత్ర దినోత్స వేడుకల్లో భాగంగా సంగారెడ్డిలోనిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి సంతోష్‌కు ప్రశంసా పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు విద్యా జ్యోతి స్కాలర్‌షిప్‌లు

**జహీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంని మల్చల్మా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు గురువారం విద్యా జ్యోతి స్కాలర్‌షిప్‌లను కెనెరా బ్యాంక్ మేనేజర్ పట్లోళ్ల అరవింద్ అందచేశారు. తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులకు రూ. 5 వేలచొప్పున మేనేజర్ విద్యార్థులకు అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత కాంబ్లే, ప్రత్యేక అధికారిణి ప్రవీణ, పిఆర్‌టియు తెలంగాణ జహీరాబాద్ అధ్యక్షులు తులసిరాం రాథోడ్, ఉపాధ్యాయులు రాజు, హీరాలాల్ చౌహాన్, పిడి సత్యనారాయణ,విద్యార్థులు పాల్గొన్నారు.


మంత్రి దామోదర్ నుంచి అవార్డు అందుకున్న ఎంపీడీఓ సత్తయ్య

## ఎంపిడివో సత్తయ్యకు ఉత్తమ అవార్డు

**కంగ్టి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సత్తయ్యకు సంగారెడ్డిలో గురువారం మంత్రి దామోదర్ రాజ నర్సింహ, జిల్లా కలెక్టర్లు వల్లూరి క్రాంతి ఆధ్వర్యంలో ఉత్తమ ఎంపిడివో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అవార్డు రావడంతో మరింత బరువు బాధ్యతలు పెరిగాయన్నారు.

**బీసీ హాస్టల్ వార్డెన్ పండరికి అవార్డు:**
కంగ్టి బీసీ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న పండరికి కూడా మంత్రి దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పండరి వార్డెన్ మాట్లాడుతూ నాకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడంతో మరింత బరువు బాధ్యతలు పెరిగాయని అన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న గురుకుల కళాశాల ప్రిన్సిపల్


మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపల్

**హత్నూర ఆగస్టు 15, ప్రభాతవార్త:** హత్నూరలోని ప్రభుత్వ అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ వెంకట వివేకానందా జిల్లా ఉత్తమ ప్రిన్సిపల్ ఆవార్డును అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గరువారం సంగారెడ్డిలో జరిగిన ఆవార్డుల ప్రధానోత్సవ,కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపల్ ఆవార్డును అందుకున్నారు. ఉత్తమ ఫలితాలలో కళాశాలను,జిల్లాలో మొదటి స్థానంలో, రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలపడం జరిగిందని,గురుకుల రాష్ట్ర కార్యదర్శి అలుగు వర్షిణి,ఆర్‌సిఓ భీమయ్యల ప్రోత్సాహంతో ఉత్తమ ఫలితాలు సాధించామని ప్రిన్సిపల్ ఈసందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

## జిల్లా ఉత్తమ పైలెట్‌గా మహేందర్...

**కొండపాక, ఆగస్టు 15, ప్రభాతవార్త :** 108 ఎమర్జీన్సి సర్వీసుల్లో జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు కొండపాక 108 మెడికల్ టెక్నిషియన్ బైండ్ల మహేందర్‌కు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా గురువారం సిద్దిపేటలో జరిగిన 78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ టెక్నిషియన్ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా పోలీస్ కమీషనర్ అనురాధ,జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలెట్ మహేందర్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డును మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా తీసుకొవడం సంతోసంగా ఉందన్నారు. మరింత ఉత్సహంతో పని చేస్తానని తెలిపారు.


ఉత్తమ అవార్డును మంత్రి చేతుల మీదుగా అందుకుంటున్న మహేందర్


గజ్వేల్ మున్సిపల్‌పై జాతీయ జెండాను తలక్రిందులుగా ఎగురవేసిన దృశ్యం

## జాతీయ జెండాకు అవమానం

### -గజ్వేల్ మున్సిపల్‌పై తలకిందులుగా జెండా ఎగురవేత

**గజ్వేల్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 9;45 నిమిషాలకు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి జాతీయ జెండాను ఎగరవేసే సమయంలో మున్సిపల్ సిబ్బంది జెండా కర్రకు జాతీయ జెండాను ముందుగానే కట్టడంతో అలాగే ఎగరవేసే ప్రయత్నం చేశారు.కొంత దూరం జెండా పైకి ఎగిరేసరికి తలక్రిందులుగా ఉందని అందరూ చూసి జెండాను కిందికి దింపాలని అనడంతో రాజమౌళి వెంటనే జెండాను దించి సరిచేసి మరోసారి ఎగరవేయడం జరిగింది. ఈ క్రమంలో జెండాను తలక్రిందులుగా ఎగరవేసారని, జాతీయ జెండాకు అవమానం జరిగిందని పలువురు బిజెపి నాయకులు గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో మునిసిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళిపై ఫిర్యాదు చేశారు.జాతీయ జెండాను తలక్రిందులుగా ఎగరవేసారని సోషల్ మీడియాలో ఆయనపై చర్యలు తీసుకోవాలని చెక్కర్లు కొట్టాయి.ఏది ఏమైనా జాతీయ జెండా ఎగురవేసేటప్పుడు మున్సిపల్ సిబ్బంది సైతం చూసుకొని జెండాను కట్టాల్సింది.జెండాను ఎగురవేసే సమయంలో మాజీ ఎఫ్.డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య.వైస్ చైర్మన్ జక్కి,మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్


విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**కొండపాక, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం సిద్దిపేటలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు చూపరులను మైమరిపించాయి. విద్యార్థులు దేశభక్తి నేపథ్యంలో సాగిన నృత్యప్రదర్శనలు చేసి అహుతులను అలరించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విద్యార్థులను అయన అభినందించారు. అదే విధంగా విద్యార్థులను కష్టపడి ఈ విధంగా తయారు చేసినందుకు హెచ్ఎం విఠల్ నాయక్‌ను, డ్యాన్స్ మాస్టర్ రాకేష్‌ను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. విద్య పరంగా కూడా జిల్లా లోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలువాలని అకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా పోలీస్ కమీషనర్ అనురాధ, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు. హెచ్ఎం విఠల్‌నాయక్ మాట్లాడుతూ కొండపాక చరిత్రలోనే మొదటి సారిగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన డిఈఓ శ్రీనివాస్‌రెడ్డికి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డికి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డికి, మాజీ ఎంపిపి మంచాల అనసూయ కనకరాములు, మాజీ జడ్పీటిసి అనంతుల అశ్విని ప్రశాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

**బెజ్జంకి, ఆగస్టు 15,ప్రభాతవార్త :** పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన గుగ్గిళ్ల దుర్గయ్య(75) గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఇటీవల కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు అసుపత్రిలో చికిత్స చేయించిన నయడం కాకపోవడంతో దుర్గయ్య జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించడంతో గమనించిన కుటుంబీకులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మంత్రి,కలెక్టర్‌ల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సునీత

## ఏఎన్ఎమ్ సునితకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

**కోహెడ,ఆగస్టు15,ప్రభాతవార్త :** ప్రతీ రోజు ప్రజల ఆరోగ్యం సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏఎన్ఎమ్ ఎర్ర సునితకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు లభించింది.మండలంలోని బస్వాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సబ్ సెంటర్‌లో ఏఎన్ఎమ్‌గా విధులు నిర్వహిస్తున్న సునిత ప్రతీ రోజు గ్రామంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవసరమైతే మాత్రలు అందజేస్తుందని గ్రామస్థులు ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగి అవార్డుకు సిఫారసు చేయగా కోహెడ మెడికల్ ఆఫీసర్ శబ్దప్రకాష్ సునిత పేరును జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు.వారి సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి ఉత్తమ ఉద్యోగిగా ప్రకటించి గురువారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందజేసి అభినందించారు.

**హుస్నాబాద్ ఆర్‌డివో,తహసీల్దార్‌కు...**


ఉత్తమ్మ ఉద్యోగిగా అవార్డు అందుకుంటున్న తహశీల్దార్

**హుస్నాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త :** ఆర్‌డివో రాంమూర్తి, తహశీల్దార్ రవిందర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రుక్మిణిరెడ్డితో పాటు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గుగులోతు మొగిలినాయక్, మున్సిపల్ కార్యాలయం నుండి వన మహోత్సవం సూపర్‌వైజర్ జాలిగం శంకర్,బిల్ కలెక్టర్ వ్ రాజమౌళి,మెప్మా టిఎమ్‌సి మత్యాల రాజుతో పాటు హుస్నాబాద్ మండల కేంద్రంలో వివిధ రంగాల్లో విధులు నిర్వహించే అధికారులు ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం గురువారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన స్వతంత్ర వేడుకల్లో రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ మనుచౌదరిల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై అవార్డుల తీసుకున్నారు.అవార్డులు తీసుకున్న ఉద్యోగులకు కలెక్టర్,మంత్రి అభినందనలు తెలిపారు.

## బెస్ట్ అవార్డును అందుకున్న ఎస్ఈ జానకిరామ్


కలెక్టర్, ఎమ్మెల్యేల నుంచి అవార్డును అందుకుంటున్న జానకిరామ్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ మెదక్ జిల్లా ఎస్ఈ జానకిరామ్, పట్టణ లైన్‌మెన్ ప్రశాంత్‌కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుల చేతుల మీదుగా బెస్ట్ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ జానకిరామ్ మాట్లాడుతూ తనకు బెస్ట్ అవార్డు రావడంతో మరింత బాధ్యత పెంచిందన్నారు.

## సిఐ రేణుకరెడ్డికి ఉత్తమ అవార్డు


సిఐ రేణుకరెడ్డికి ప్రశంసా పత్రం అందచేస్తున్న కేశవరావు

**అల్లాదుర్గం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ సలహాదారు కేశవరావు ముఖ్యఅతిథిగా హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులకు అవార్డులు అందచేశారు. సిఐ రేణుకరెడ్డి అల్లాదుర్గం సర్కిల్ పరిధిలోని అల్లాదుర్గం, రేగోడ్, పెద్ద శంకరంపేట, టేక్మాల్ మండలాల ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ప్రశంసా పత్రం, అవార్డులను అందచేశారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఆమలు చేయండి

**హత్నూర ఆగస్టు 15 ,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అదేశాలను ఆమలు చేసి,తమ గ్రామపంచాయతీ కార్యదర్శిని డిప్యూటేషన్‌పై ఇతర గ్రామపంచాయతీకి పంపించవద్దని హత్నూర మండలం నవాబుపేట గ్రామస్థులు గురువారం హత్నూర ఎంపిడిఓ శంకర్‌కు వినతి పత్రం అందజేశారు.కలెక్టర్ అదేశాలకు విరుద్ధంగా నవాబుపేట కార్యదర్శిని బోర్పట్ల గ్రామపంచాయతీకి పంపించడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు.


ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు



క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

## పట్టణంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**నర్సాపూర్ అగస్టు 15. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నర్సాపూర్ మున్సిఫ్ కోర్టులో న్యాయమూర్తి కె.అనిత, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, ఎంపిడివో కార్యాలయంలో జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కమలాద్రి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో బుచ్యానాయక్, పోలీస్ స్టేషన్‌లో సిఐ జాన్‌రెడ్డి, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ పద్మ, ఫారెస్ట్ కార్యాలయంలో రేంజీ అధికారి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, పశు వైద్యశాలలో ఏడిఎ జనార్ధన్‌రావు, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం గౌర్తిశంకర్,పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ రాజుయాదవ్, మార్కెట్ కమిటీ కార్యాలంలో కార్యదర్శి ప్రతాప్‌గౌడ్ జాతీయ జెండాలను ఎగుర వేశారు. గ్రంథాలయం కార్యాలయంలో, ఐసిడిఎస్, పంచాయతీ రాజ్ కార్యాలయంలో, లయన్స్ క్లబ్ కార్యాలయంలో జూనియర్ కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేయగా వివిద ప్రభుత్వ శాఖల కార్యాలయాలతో పాటు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్త చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, మాజీ వైస్ ఎంపిపి వెంకటనర్సింగరావు, నాయకులు సత్యంగౌడ్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, సింగాయిపల్లి గోపి, బోగ చంద్ర శేఖర్, షేక్ హుస్సెన్, నాగరాజుగౌడ్, రింగుల ప్రసాద్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

**మునిపల్లి మండలంలో...**



మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృశ్యం

**మునిపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మునిపల్లితో పాటు మండలంలోని ఆయా గ్రామల్లో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాండురంగలు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్బంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్బంగా పాఠశాలలో విద్యను అర్జిస్తున్న విద్యార్థులకు దిడిగె ప్రవీణ్‌కుమార్ సహకారంతో వాసవీ క్లబ్ తరపున మధ్యాహ్న భోజనం చేసేందుకు స్టీల్ ప్లేట్‌లను అందచేశారు. పాఠశాలకు వాసవి క్లబ్ సహకారం అందిస్తామని క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, మాజీసర్పంచ్ రమేష్, నాయకులు మంతూరి సుధాకర్‌రెడ్డి, సతీష్, సిద్దన్న, రామగౌడ్, వీరేందర్, వీరేశం, కృష్ణ, ఆంజనేయులు, వాసవి క్లబ్ సభ్యులు పురం రజని, భరత్, మల్లికార్జున్, శంకర్, జోగులు, కృపాకర్, కిషన్, రవీందర్, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు చంద్రమౌళి, మధురిమ, అరుణ కవిత, బుష్రా, విద్యార్థులు పాల్గొన్నారు.

**జహీరాబాద్ నియోజకవర్గంలో...**



క్యాంప్ కార్యాలయంలో జండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, కళాశాలల్లో, కార్యాలయాల్లో జతీయ జండాలను ఆవిష్కరించడంతో మువ్వన్నెల జండాలు రెపరెపలాడాయి. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, కోర్టు కాంప్లెక్స్‌లో సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ, మున్సిపల్, ఆర్‌డిఓ కార్యాలయాల వద్ద ఆర్‌డిఓ ఎస్ రాజు, పోలీసు ఠాణాలో డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ మహేందర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎస్ రవీందర్, ఆర్టీసి డిపోలో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, మిషన్ భగీరథకార్యాలయంపై ఈఈ సాబిర్‌అలీ, ఎస్‌టిఓవద్ద ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి, టిఎన్జీవో కార్యాలయంపై అధ్యక్షులు గడ్డం జనార్దన్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం తన కార్యాలయంపై జండాలను ఆవిష్కరించారు.

**మొగుడంపల్లి మండలంలో...**

మొగుడంపల్లితోపాటు ఆయా గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలపై త్రివర్ణ పతాకాలు ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ మహేష్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పర్వీన్, పిహెచ్‌సిపై డాక్టర్ పృథ్వీరాజ్, పంచాయితీ కార్యాలయంపై పంచాయితీ కార్యదర్శి జండాలను ఆవిష్కరించారు.

### కంగ్టిలో...

**కంగ్టి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండలంలో మువ్వన్నెల జాతీయజెండాను ఎగురవేశారు.దెగుల్‌వాడీ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కంగ్టి మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీ, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషదారణతో ప్రజలను ఆకట్టుకున్నారు భారత్‌మాతాకీ జైఅంటూ నినాదాలతో మార్మోగాయి.

**నిజాంపేటలో..**

**నిజాంపేట(ఖేడ్), ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నిజాంపేట తహశీల్దార్ నాగ జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. జాన్సన్, శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కల్హేర్‌లో మండలంలో...**

**కల్హేర్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కల్హేర్‌తోపాటు ఆయా గ్రామాలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగ జరుపుకున్నారు. మండల కేంద్రమైన కల్హేర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అదికారులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద పతాకావిష్కరణ గావిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్



వివేకానంద విగ్రహం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకల దృశ్యం



మున్సిపల్ కార్యాలయంలో జాతీయగీతం ఆలపిస్తున్న నాయకులు



కొండపాకలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్ దిలీప్‌నాయక్



కొడిపల్లిలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట...



రామంచలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్

# ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



సిద్దిపేటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చక్రధర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో గురువారం 78వ పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఊరురా..వాడవాడనా మువ్వన్నెలజెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్టీ కార్యాలయాలు, కులసంఘాలు, యువజన సంఘాల ఎదుట మూడు రంగుల జెండాలను ఆవిష్కరించారు.

**కలెక్టరేట్‌లో..**

జిల్లాలోని కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ జాతీయ జెండాను ఎగరవేశారు. అంతకు ముందు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఆర్వో నాగరాజమ్మ, వివిధశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సీపీ కార్యాలయంలో..**

సీపీ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాయలంలో..**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని చక్రధర్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించి గౌరవ వందనం చేశారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు బాల్‌రెడ్డి, కొండం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ కార్యాలయంలో**

జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మంద పవన్ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. దేశం కోసం పోరాడి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహనీయులందరికి ఘనంగా నివాళులర్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, శంకర్, బస్సీలాల్, జనార్ధన్, మల్లేశం, చంద్రం, సంపత్, ప్రసన్నకుమార్, శ్రీనివాస్, రాజయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో**

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాకి అనంద్, మహేందర్‌రావు, గోపికృష్ణ.మంద పాండు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో..**

సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజులరాజనర్సు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అలాగే లాల్ కమాన్‌పై చైర్మన్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, గుండ్ల యోగి, మల్లికార్జున్, సాయిఈశ్వర్‌గౌడ్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య బిఆర్‌ఎస్ నాయకులు మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**

కొమురవెల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మండల కేంద్రంలోని కొమురవెల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాయలం వద్ద మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, బిఆర్ఎస్, బిజెపి, సీపీఎం కార్యాలయాల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు బూరుగోజు నాగరాజు, సత్తిరెడ్డి, భిక్షపతిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రాజే మల్లన్నస్వామి కార్యాలయంలో ఈవో బాలాజీ, తహశీల్దార్ కార్యాయలం వద్ద తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ కార్యాయలంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, పంచాయతీలవద్ద ప్రత్యేక అధికారులు జెండాను ఆవిష్కరించారు.

**మిరుదొడ్డిలో...**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో, గ్రామ పంచాయతీల వద్ద, యువజనసంఘాలు, కుల సంఘాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంవద్ద డిప్యూటీతహశీల్దార్ వీరేశం, ఎంపిడిఓ కార్యాలయంవద్ద ఎంపిడిఓ గణేష్‌రడ్డి, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో ప్రభుదాస్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎవో మల్లేశం, పిహెచ్‌సి వద్ద డా॥ షమీం సుల్తానా, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ పర్శరాం, పీఏసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను అవిష్కరించారు.

**చిన్నకోడూరులో..**

చిన్నకోడూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిధిలోని రామంచ గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సొప్పందడి చంద్రశేఖర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో భూమిరెడ్డి, ఎల్లారెడ్డి, పెద్దరాములు, పల్లె రాజు ముదిరాజ్, ఎల్లం, శంకర్, సంతోష్‌కుమార్, భగవాన్, భగవంతు, శీను, రాజిరెడ్డి, ప్రవీణ్‌పంతులు పాల్గొన్నారు.

**కొండపాక, కుకునూరుపల్లి మండలంలో...**

**కొండపాక, అగస్టు 15, ప్రభాతవార్త:**78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కుకునూరుపల్లి, కొండాపాక మండలాల్లో ఘనంగా జాతీయ పతకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. కొండపాక ఐఒసి ముందు తహసీల్దార్ దిలిఫ్‌నాయక్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ వన్నీషా, కస్తూర్బాపాఠశాలలో, బిసి, ఎస్సీ హస్టల్స్‌ల్లో, గురుకుల్లాల్లో అయా ప్రధానోపాధ్యాయులు, పిహెచ్‌సిలో డాక్టర్ శ్రీధర్, జాతీయ జెండాలను ఎగుర వేశారు. అదే విధంగా కుకునూరుపల్లిలో తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, పిహెచ్‌సిలో డాక్టర ప్రవీన్ తోపాటు, రెండు మండలాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, యువజన సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, హమాలీ సంఘాలు, వారి కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎరుగ వేశారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 15,ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగవైభంగా నిర్వహించారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితందర్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, గాంధీ విగ్రహం, గ్రంథాలయం ముందు వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్, ఎంపిడివో కార్యాలయం ముందు ఎంపిడీవో, పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటరాజాగౌడ్, ఐకెపి కార్యాలయం ముందు ఏపిఎం రాములు, పీఏసీఎస్ కార్యాలయం ముందు చైర్మెన్ బాదె చంద్రం, ఎక్సైజ్ కార్యాలయం ముందు ఎక్సైజ్ సీఐ రాణి, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ, మెదక్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిమ్మెవద్ద బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.రమేష్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, బిజెపి కార్యాలయం ముందు పట్టణ అధ్యక్షుడు దమ్మయ్యగారి భానుచందర్, శివాజీ విగ్రహం ముందు మెదక్, సిద్దిపేట జిల్లాల సంఘటన కార్యదర్శి లక్ష్మీపతి, ఆయా వార్డులలో కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, చంద్రపు శోభకొండల్‌రెడ్డి, దేమె యాదగిరి, మల్యాల కవితా కిషన్, దేవుని జయ రాజు, చింతల రాధాభవాని యాదగిరి, చిలుక గంగాధర్, సరాఫ్ సౌభాగ్య శ్యామ్, చిత్తారమ్మ దేవాలయం ముందు సగర సంఘం ఉపాధ్యక్షుడు మర్కు బాలరాజ్ సగర, వంజరి సంఘం ముందు అధ్యక్షుడు నవాత్ చిన్న శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ముందు అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, స్వర్ణకార సంఘం ముందు అధ్యక్షుడు కిష్టాపురం రామకిష్టాచారి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోచమ్మల సిద్దరాములు, పద్మశాలి సంఘం ముందు అధ్యక్షుడు మద్దెల రమేష్, కేసీఆర్ కాలనీలో అద్యక్షుడు కట్ట ప్రభాకర్, వివేకానంద విద్యాలయం ముందు కరస్పాండెంట్ రామ్‌కుమార్, మంజీరా విద్యాలయం ముందు కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, స్నేహ కళాశాల ముందు చైర్మెన్ వలిశెట్టి సత్యనారాయణ, వివేకానంద విగ్రహం ముందు వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షుడు దోమకొండ చిన్న శ్రీనివాస్‌తో పాటు ఆయా సంఘాలు, తదితర కార్యాలయాల ముందు భారత జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్బంగా మంజీరా, వివేకానంద, అక్షర విద్యాలయాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

**కొడిపల్లి మండలంలో...**

**కొడిపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని గురువారం నాడు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కొడిపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ శ్రీనివాస్, కాంగ్రెస పార్టీ కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్ రావు, ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద ఫీల్డ్ అఫీసర్ మహేశ్‌కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పద్మ, పోలీస్ స్టేషన్ ఎదుట స్థానిక ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, సమీకృత సంక్షేమ వసతి గృహం ఎదుట ప్రిన్సిపాల్ పద్మజ, పశువైద్యశాల వద్ద డాక్టర్ రాజు, ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఎంపిగిఓ శ్రీనివాస్, కొడిపల్లి డివిజన్ వ్యవసాయ కార్యాలయం ఎదుట ఎడిఎ పుణ్యవతి, డివిజన్ పంచాయతీరాజ్ కార్యాలయం ఎదుట డిఈఈ అమేరేశ్వర్, ఐకెపి కార్యాలయం ఎదుట ఎపిఎం సంగమేశ్వర్, ఈజీఎస్ కార్యాలయం ఎదుట ఎపిఓ పుణ్యదాస్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ ఫర్నాజ్, ఆదర్శ వసతి గృహం వద్ద ఎస్టీ వసతి గృహం వద్ద ఇంచార్జి వార్డెన్ జయరాజు , తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ ఆంజనేయులు, మండల కేంద్రంలో గల అంగన్‌వాడి కేం ద్రాలలో అంగన్‌వాడి కార్యకర్తలు, సబ్‌స్టేషన్ వద్ద ఎఈ, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, త్రివర్ణ పతాకాని వేగుర వేశారు. కాగా కౌడిపల్లిలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు వివిధ రకాల వేషధారణలలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, వైస్ చైర్మెన్ బోడ్ల నవీన్ గుప్త, జిల్లా ఆర్య వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి కౌడ శ్రీనివాస్ గుప్త, ఆయా పార్టీలకు చెందిన మండలపార్టీ అధ్యక్షులు, తాజ మాజీ సర్పంచులు, ఎంపిటీసిలు, విద్యార్థులు, ఆయా శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవిద్య పాఠశాలలో...**

**పాపన్నపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీవిద్య పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పురవీధుల గుండా జాతీయ గీతాలు ఆలపిస్తూ, దేశ నాయకులను స్మరిస్తూ నిర్వహించిన ప్రభాతబేరి ఆకట్టుకుంది. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాలలో వరి నారుతో వేసిన భారతదేశ పటం ప్రజలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, కారస్పాండెంట్ నిట్టలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నమూనా అయుధాలతో పెరేడ్ నిర్వహించిన విద్యార్థులు

## రాష్ట్రంలోనే మొదటిసారిగా
## నమూనా ఆయుధాలతో కుకునూర్‌పల్లి పాఠశాలలో పెరేడ్

**కొండపాక, అగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే మొదటిసారిగా నమూనా అయుధాలతో విద్యార్థులతో స్వాతంత్ర్య దినోత్సవంరోజు పెరేడ్ నిర్వహించడం గర్వకారణంగా ఉందని హెచ్‌ఎం బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా పాఠశాల ప్రాంగణంలో 65 మంది విద్యార్ధులతో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పరేడ్‌ను నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే క్రమ శిక్షణ, దేశ భక్తి అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందండాలని కోరారు. సామాజిక కార్యకర్త పొల్కంపల్లి నరేందర్ తన సొంత ఖర్చులతో తయురు చేయించి పాఠశాలకు అందించిన నమూనా అయుధాలతో 65 మంది విద్యార్థులు పరేడ్ నిర్వహించి పాఠశాలలో పథకావిష్కరణ సందర్బంగా గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో అమ్మ అదర్శ పాఠశాల కమీటి చైర్మన్ నవనీత, మాజీ ఎస్‌ఎంసి చైర్మన్ మల్లం ఐలయ్య, మాజీ మండల కో అప్షన్ మెంబర్ అజీమొద్దిన్, పిఈటి రాజ్ కుమార్ గ్రామపెద్దలు, యువజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులను గ్రామ పెద్దలు అభినందించారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఝరాసంగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలో గురువారం 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాలయాలు, కళాశాలల్లో జాతీయ జండాలను ఆవిష్కరించి వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. విద్యార్థులు జాతీయనాయకులు వేషాదారణతో అందరిని ఆకట్టుకున్నారు. ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయంపై ఎంపిడిఓ సుధాకర్, రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ తిరుమలరావు, పోలీసు ఠాణాలో ఎస్సై నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్ జాతీయ జండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపిఓ రాజ్‌కుమార్, అధికారులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కౌడ శ్రీనివాస్ గుప్త యువసేన

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
### శ్రీనన్న యువసేన భారీ బైక్ ర్యాలీ

**కౌడిపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** యావత్ భారత దేశం ప్రతియేట ఆగష్టు 15న జరుపుకుంటున్న స్వాతంత్ర్య వేడుకలు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ గ్రామాలకు తెలిసేలా కాంగ్రెస్ యువ నాయకుడు కౌడ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శ్రీనన్న యువసేన భారీ బైక్ ర్యాలీని గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కౌడిపల్లి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట కా ంగ్రెస్ నియోజక వర్గ యువ నాయకులు కౌడ శ్రీనివాస గుప్త జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ కౌడిపల్లి ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా నిర్వహిస్తు, ధర్మాసాగ్, ముంద్రాయి, దేవులపల్లి గ్రామాల మీదుగా భారీ బైక్ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్బంగా కౌడ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతు ఏక్కడ చూసిన మత పిచ్చితో దాడులు, హింస కాండలు, విధ్వంసం సృష్టించి ప్రజల్లో అశాంతి అలజలుదులు జరుగుతున్న ఈ తరుణంలో భారత దేశం వ్యాప్తంగా ఐక్యతగా ఉండలాంటే స్వాతంత్ర్య వేడుకల విషయాలను గ్రామ ప్రజలకు తెలిసే ఈ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ ర్యాలీ ద్వారా గ్రామీణ ప్రజల్లో నూతన ఉత్తేజంతోపాటు దేశ భక్తి పెంపోందించ బడుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు శ్రీనన్న యువసేన నాయకులు నాంద్ల వెంకటేశ ం గుప్త, కుర్మసంఘం మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మన్ యాదవ్, చంద్రం మనోహర్ గౌడు, మక్బుల్, అలీమొద్దీన్, సాగర్, శ్రీనివాస్‌లతోపాటు 30 మంది యువకులు తదితరలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎమ్మెల్యే

**నర్సాపూర్ అగస్టు 15. ప్రభాతవార్త :** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు.గురువారం స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 25వ వర్ధంతి సందర్బంగా చాముండేశ్వరి పంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా స్వర్గీయ లక్ష్మారెడ్డి అభిమానులు అధికసంఖ్యలో రక్తదానం చేశారు. అంతకు ముందు లయన్స్ క్లబ్‌లోగల లక్ష్మారెడ్డి విగ్రహం వద్దకు ఎమ్మెల్యే సునీతారెడ్డి తోపాటు నాయకులు ,కార్యకర్తలతో కలిసి వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, మాజీ వైస్ ఎంపిపి వెంకటనర్సింగరావు, నాయకులు సత్యం గౌడ్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, సింగాయిపల్లి గోపి, బోగ చంద్ర శేఖర్, షేక్ హుస్సెన్, నాగరాజుగౌడ్, రింగుల ప్రసాద్, జగపతి పాల్గొన్నారు.

### అంగన్‌వాడి చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి

**నర్సాపూర్ ఆగస్టు 15, ప్రభాతవార్త :** అంగన్‌వాడి చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని 2వ వార్డు కౌన్సిలర్ లతరమేశ్‌యాదవ్ అన్నారు. గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లత రమేశ్‌యాదవ్ అధ్వర్యంలో సునీతారెడ్డి కాలనీలోగల అంగన్‌వాడిలో చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ హైమావతి, ఆయా సుజాత, ఆశవర్కర్ మాధవీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రామాంజనేయులుకు

**కౌడిపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పార్టీ పటిష్టత ఎంతో సేవ చేసినవారికి సముచితమైన పదవులను ఇచ్చి గౌరవపర్చారు. గురువారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కౌడిపల్లి మండల పార్టీ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్‌గా వెంకట్‌రావుపేట గ్రామానికి చెందిన రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు వారు తెలిపారు. నూతనంగా ఎంపికైన మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు మాట్లాడుతు తనపై నమ్మకంతో సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమించిన టిపిసిసి ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడు, రాష్ట్ర మహిళ నాయకురాలు చిలుముల సుహాసినిరెడ్డి, చిలిపిచెడ్ మాజీ జెడ్పిటీసి చిలుమలు శేషసాయిరెడ్డి, కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్‌రావు ధనవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాషా, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడు, వీరా గౌడు, లక్ష్మన్, విష్ణు వర్ధన్ రెడ్డి, సుధాకర్, ప్రభాకర్‌చారీ, కిరణ్ గౌడు తదితరలు పాల్గొన్నారు.


కందిలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్


సిర్గాపూర్ పోలీసు ఠాణాలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం


చౌటకూరులో గౌరవ వందనం చేస్తున్న ఎన్‌సిసి క్యాడెట్లు


నాగల్‌గిద్దలో జాతీయ జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


శివ్వంపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్...


రామచంద్రాపురంలో కార్పొరేటర్ సిందూ ఆదర్శ్‌రెడ్డి...


రామచంద్రాపురంలో కార్పొరేటర్ పుష్పనగేష్...


చౌటకూరు గ్రామ పంచాయతీలోతహసీల్దార్ ఈశ్వర్‌రాణి


న్యాల్‌కల్‌లో రెవెన్యూ కార్యాలయం వద్ద...


హద్నూర్‌లో స్వామి వివేకానంద విగ్రహం వద్ద...


టేక్మాల్‌లో...


నారాయణఖేడ్‌లో జండాకు వందనం చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే...

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన కవాతులో ఎంపి, ఎమ్మెల్యేలు గౌరవవందనం స్వీకరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, ఆర్‌డిఓ చక్రవర్తి, తహసీల్దార్ భాస్కర్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వారూప్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాకేష్ శెట్కార్, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**ఆర్‌డిఓ కార్యాలయంలో...**

పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్, తెలంగాణ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్, కల్హేర్ మండల మాజీ ఎంపిపి అధ్యక్షులు గుజ్జపు సుశీల అంజయ్య, మాజీ జడ్పీటిసి లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్‌రెడ్డి, మండల బిఆర్‌ఎస్ మాజీ అధ్యక్షులు, దుద్రరం మాజీసర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు గంగాం, ఆర్‌డిఓ, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణరెడ్డి, ర్యాకల్ మాజీ సర్పంచ్ అంజయ్య, గీత పారిశ్రామిక సంగం తాలుకా డైరెక్టర్ శంకర్‌గౌడ్, అనంత సాగర్ మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, పండరి,జ్ఞానేశ్వర్, గోపాల్ రెడ్డి, విజయ్, జగదీష్‌పాటిల్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం టేక్మాల్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ క్రిష్ణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ తుక్కయ్య, ఎంపిపి కార్యాలయం వద్ద ఎంపిపి ఎంపిడిఓ రియాజోద్దీన్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి రాకేష్, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ మురళి, గాంధీభవన్ వద్ద సుధాకర్ సహకార సంఘం వద్ద చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి, డిసిసిబి బ్యాంక్ వద్ద మేనేజర్ చంద్రశేఖర్, ఐకెపి కార్యాలయం వద్ద ఎపిఓ రామ క్రిష్ణ, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయాధికారి రాంప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి, మీసేవ కేంద్రం వద్ద సలీం, ఫోటో ఫన్ స్టూడియో వద్ద మజర్ జాతీయ పతకాలను ఎగురువేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోన క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గం మండలంలో...**

**అల్లాదుర్గం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, కాయితంపల్ల తదితర గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అల్లాదుర్గం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కరుణ, మండల ఉపాధి హామి కార్యాలయంలో ఎంపిడిఓ శంకర్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సతీష్‌కుమార్, పోలీసు ఠాణ వద్ద ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీనివాస్, కేజీబీవీ పాఠశాలలో ఎస్‌ఓ స్రవంతి, జడ్పీహెచ్‌ఎస్ వద్ద ప్రధానోపాధ్యాయులు ధనుంజయ, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ప్రభాకర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రాజేష్, రైతు సంఘం వద్ద అధ్యక్షులు బదిలీ రమేష్ జాతీయ జండాలను ఆవిష్కరించారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు, నాయకులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషాలను ధరించి జాతీయ జండాను చేతబూని దేశానికి, రైతులకు, సైనికులకు అనుకూలంగా నినాదాలు చేస్తూ నిర్వహించిన ప్రభాతబేరి ఆకట్టుకున్నాయి. న్యాల్‌కల్‌లో రెవెనూ, మండల పరిషత్, వ్యవసాయ, సొసైటీ, పిహెచ్‌సి, విద్యుత్, హద్నూర్‌లో పోలీసుఠాణా, సొసైటీ, విద్యుత్ సబ్‌స్టేషన్, మిర్జాపూర్ (బి)లో పిహెచ్‌సి, పిజి కళాశాల, బసంత్‌పూర్‌లో వ్యవసాయ పరిశోధన కేంద్రం, గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, శాస్త్రవేత్తలు జండాను ఆవిష్కరించారు.

**చౌటకూరు మండలంలో...**

**చౌటకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించడంతో గ్రామాల్లో జండా రెపరెపలాడింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయం కార్యాలయాలబాధ్యులు జండాను ఆవిష్కరించారు. చౌటకూరు గ్రామపంచాయతీ, రెవిన్యూ కార్యాలయంలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ఈశ్వర్‌రాణి, ప్రధానోపాధ్యాయులు, కార్యాలయాల్లో అధికారులు జెండాలను ఎగురవేశారు. ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గారెల నర్సింలు జండాను ఆవిష్కరించారు.

**సుల్తాన్‌పూర్ జెయన్‌టీయు కళాశాలలో...**

మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జెఎన్‌టియు కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి నర్సింహ జాతీయ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**పుల్కల్ మండలంలో...**

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని జాతీయ జండాలను ఆవిష్కరించారు. ఎంపిపి కార్యాలయంలో ప్రత్యేక అధికారి బాల్‌రాజ్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ, పోలీసు ఠాణాలో పోలీసులు పరేడ్ నిర్వహించాక ఎస్‌ఐ పాటిల్‌క్రాంతి జండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.

**మోడల్ స్కూల్‌లో...**

**రాంచంద్రాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలపరిధిలోని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ ఎ.రామ్‌ప్రసాద్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి భిన్నత్వంలో ఏకత్వం అనే ఇతివృత్తంతో పండగ కార్యక్రమాలు నిర్వహించారు. మతాల పై స్కిట్, వివిధ రాష్ట్రాల సంస్కృతులపై నృత్యాలు, మార్చి ఫాస్ట్ కార్యక్రమలు ఆకట్టుకున్నాయి. రోల్‌ప్లే విజేతలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వరలక్ష్మి కమిటి సభ్యులు లింగేశ్వరి, పేరెంట్స్, టీచర్స్ అసోసియేషన్ సభ్యులు వీర భద్రస్వామిలు ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కౌన్సిలర్ పి రవీందర్‌రెడ్డి, అక్షయపాత్ర ఫౌండేషన్ సంస్థ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఫలహారాలను స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

**భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్‌లలో...**

భారతీనగర్ డివిజన్ పరిధిలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలుకాలనీల్లో కార్పొరేటర్ సిందూఆదర్శ్‌రెడ్డి, రామచంద్రాపురంలోని జిహెచ్‌ఎంసి కార్యాలయంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలసి జాతీయ పతాకాన్ని ఎగువేశారు. ఎల్‌ఐజి కాలనీలో విద్య భారతి స్కూల్, ఎంఐజి కాలనీలో వాణి విద్యానికేతన్ స్కూల్, సీనియర్ సిటిజన్ భవన్, సిక్కి కార్యాలయం, ఓల్డ్ ఎంఐజి సొసైటీ కార్యాలయం, సి పార్క్, మ్యాక్స్ సొసైటీ కాలనీ, ఎల్‌ఐజి సొసైటీ కార్యాలయం, వార్డు కార్యాలయంలో జాతీయ జండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్‌లోని కాలనీ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, సర్కిల్, డివిజన్ అధ్యక్షులు, బిఆర్‌ఎస్ నాయకులు, మహిళ సంఘాల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

**ఓల్డ్ రామచంద్రాపురం పాత జిహెచ్‌ఎంసి కార్యాలయంలో...**

రామచంద్రాపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రాపురం పాత జిహెచ్‌ఎంసి కార్యాలయంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. బిసి వసతి గృహం, ఎంపిపిఎస్ పాఠశాల, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కార్పోరేటర్ పుష్పనగేష్ పాల్గొన్నారు.

**బిహెచ్‌ఈఎల్‌లో...**

బీహెచ్ఇఎల్ రామచంద్రపురంలో హెచ్‌పిఇపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి రాజా, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ వి శ్రీనివాస రావు, జనరల్ మేనేజర్, కమ్యూనిటీ సెంటర్ అధ్యక్షులు చంద్రశేఖర్ సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, డీఆర్‌ఓలతో, అధికారులు, సిసి ఆర్గనైజింగ్ కమిటి, యూనియన్‌లు, అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. సిఐఎస్ఎఫ్, పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన మార్చ్ పాస్ట్, ఫైర్ డ్రిల్, బీహెచ్ఈఎల్ హైద్రాబాద్ సిఐఎస్ఎఫ్ వారు నిర్వహించిన నైపుణ్యాల ప్రదర్శన, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

**సిర్గాపూర్ మండలంలో...**

**సిర్గాపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంల గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సిర్గాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగారం శ్రీనివాస్, పోలీసు ఠాణాలో ఎస్‌ఐ వెంకట్‌రామ్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మల్సూర్ నాయక్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల విద్యార్థులు గ్రామాల్లో ప్రభాతబేరి నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ జండాలు రెపరెపలాడాయి. ఆయాకార్యక్రమాల్లో ఎఎస్‌ఐ రవీందర్‌గౌడ్, కానిస్టేబుల్‌లు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,అధికారులు పాల్గొన్నారు.

**కందిలో...**

**కంది, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కందిలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, శివకుమార్, ఎంపి హకీమ్, ఖాజాఖాన్, మందుల వరలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి బలరాం, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, పోలీసు ఠాణాలో ఎస్‌ఐ సాయిలు, మోడల్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్, ఎంపి మహేశ్వర్‌రావు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో...**

**శివ్వంపేట, ఆగస్టు15 ప్రభాతవార్త:** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో నాగేశ్వర్‌గుప్త, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో బుచ్చానాయక్, హాస్పిటల్ వద్ద డాక్టర్ సాయి సౌమ్య, కాంగ్రెసకార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో రాంమూర్తి

## ఘనంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హుస్నాబాద్‌రూరల్,ఆగస్టు15,ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్,ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాంమూర్తి,ఏసిపి కార్యాలయంలో ఏసిపి వాసాల సతీష్,సిఐ కార్యాలయంలో సిఐ కోంద్ర శ్రీనివాస్,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్,గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్‌కుమార్,సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్,బత్తుల శంకర్‌బాబు,కొంకటి కిశోర్,అపోలో వొకేషనల్ జూనియర్ కళాళాశాలలో ప్రిన్సిపాల్ వేముల గణేష్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించిన విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు పెన్నులు స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ డిడిలు అందజేత

**కొల్చారం, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు గురువారం 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు మెరిట్ స్టూడెంట్స్‌కు పోతంశెట్టిపల్లి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ డీడీలను పోతంశెట్టిపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ క్రాంతి కిరణ్ విద్యార్థులకు అందజేశారు.కార్యక్రమంలో గౌరీ శంకర్, పుల్లబోయిన నర్సింలు, చిట్యాల యాదయ్య, సిద్ధిరాములు, నర్సింలు, యాదగిరి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఎందరో మహానీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం : ఎమ్మెల్యే

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ఎందరో మహానీయుల త్యాగ ఫలితం నేటి స్వాతంత్ర్య దినోత్సవం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు.గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం రాందాస్ చౌరస్తాలో, మెదక్ రాచవీడు ఖిల్లాపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి నేటికి 78 ఏండ్లు అవుతుందని, ఎందరో మహానీయుల త్యాగ ఫలితం నేటి స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. అనంతరం మెదక్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే స్వాతంత్ర్య దినోత్స వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, బొజ్జ పవన్, మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్‌లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యంగౌడ్, లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, అంజద్, షమీ, రాగి అశోక్, జ్యోతి కృష్ణ, హరిత, మందుగుల గంగాధర్, సిద్ధి రాములు, రాంచంద్రాగౌడ్, గారి రమేష్, అశోక్, అమీర్,


ఖిల్లాపై జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

సాధిక్, లల్లూ, మెజాంబిల్, నాగరాజు, దేవులా, గూడూరి కృష్ణ, అరవింద్, హఫీజ్ మోల్సాబ్, ప్రభాకర్, బాల్‌రాజ్, కొండ శ్రీను, గూడూరి శంకర్, అరవింద్, జిలకరి రాజలింగం, బోయిని రాజులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో...**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణాగౌడ్, కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, విశ్వం, జయరాజ్, కిషోర్, ఆర్‌కే. శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, సీహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, రాజు, నాయకులు లింగారెడ్డి, సలాం, మోచి కిషన్, గోవింద్, కసాపురం మధు, శ్రీకాంత్, పాపయ్య, గౌస్, కిషన్, కృష్ణ, కిరణ్, సాప సాయిలు, రాంచంద్రారెడ్డి, సతీష్‌రావు, వెంకట్‌రావు, కాశీనాథ్‌రావు, శ్రీనాథ్‌రావు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**న్యాల్‌కల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలోని వడ్గి గ్రామంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందచేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆనందీశ్వర్, బాధ్యులు శ్రీకాంత్, గణపతి, ధనరాజ్, రమేష్, శంకర్, వీరప్ప, రవి, సలీం పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**హుస్నాబాద్, ఆగస్టు 15,ప్రభాతవార్త :**

భూవివాదంలో సొంత అన్ననే చంపిన తమ్ముడిని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళ్తే అక్కన్నపేట మండలం మసిరెడ్డితండాకు చెందిన గుగులోతు రాజు,భీమా అన్నదమ్ములకు ఇటీవల ఆస్తుల విషయంలో గొడవ జరగగా ఈ గొడవను మనుసులో పెట్టుకున్న తమ్ముడు భీమా ఈనెల 12వ తేదీన హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహణంపై వచ్చి అన్న రాజుతోపాటు తండ్రి రాములును తన బార్య,కొడుకుతో కలసి కర్రలు,పైపులతో దాడిచేయగా రాజు తలపై తీవ్రగా యమై మరణించాడు.ఈ విషయంలో అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు కాగా నిందితులు పరారీలో ఉన్నారు.

అయితే బుదవారం మధ్యాహ్నం జనగామ ఎక్స్ రోడ్డు నుండి ద్విచక్ర వాహణంపై నిందితుడు భీమా వస్తున్నాడని పోలీసులకు సమాచారం అందడంతో సిఐ శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్‌ఐ విజయ్‌భాస్కర్‌లు తమ సిబ్బందితో కలసి పట్టుకుని విచారించగా నేరం అంగీకరించిన భీమాను అరెస్ట్ చేసి బైక్ స్వాదీనం చేసుకుని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.


జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న బీజేపీ నాయకులు

## బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా జెండా ఎగరవేసిన నేతలు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వారిని మననం చేసుకోవాలన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా అడుగులు వేస్తున్నటువంటి భారతదేశం ప్రపంచంలోనే మంచి స్థానానికి వెళ్లడం నరేంద్ర మోడీ కృషి వల్ల జరుగుతుందన్నారు. నేటి తరం యువకులు, విద్యార్థులు అందరు కూడా స్వాతంత్ర్య సంగ్రామంలో అసు వులు బాసిన వారిని మననం చేసుకోవాలని, చరిత్రను అందరూ తెలుసుకోవాలని, అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మండల అధ్యక్షులు ప్రభాకర్, మోర్చాల అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, మందపురం సతీష్ పటేల్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీత, సీనియర్ నాయకులు గోవిందరాజ్, కల్కి నాగరాజ్, విఠలేష్, ఆకుల రాములు, గణేష్, సన్నీ, బంటి, రాహుల్ పాల్గొన్నారు.

## పోతంశెట్టిపల్లి యూత్ సభ్యులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**కొల్చారం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ యూత్ సభ్యులకు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్‌కుమార్ పంపించిన క్రికెట్, వాలీబాల్ కిట్లను స్థానిక నాయకులు పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.